విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
బుధవారం 27, మార్చి 2024 8పేజీలు

# ముక్కంటి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హృషికేష్ రాయ్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. హృషికేష్ రాయ్ మొదట కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్ మల్లిక్, పీఆర్వో నాగభూషణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు

**- అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ - ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు, 3 వేల నిరుద్యోగ భృతి - యువశక్తిని నిర్వీర్యం, సర్వనాశనం చేసిన దుర్మార్గుడు జగన్ - కుప్పం ఎన్నికల ప్రచారం లో చంద్రబాబు**

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం లో ఎన్నికల ప్రచారం లో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యువగళం కార్యక్రమంలో యువత ముఖాముకిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ యువత ఉత్సాహం చూస్తుంటే నాకు మళ్లీ నా పాతరోజోజులు గుర్తొస్తున్నాయి. విద్యార్థి రాజకీయాల నుండి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన నేను మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా అని అన్నారు. యువతను ఎప్పుడు చూసినా నాకు ఉత్సాహం వస్తుంది. నేను ఆధారపడింది యువశక్తిపైన , పని చేసింది చేసేది యువత కోసమే. ఎక్కడైతే యువత సమర్థవంతంగా ఉంటుందో అక్కడ విజయం ఉంటుంది. తమ్ముళ్లకోసం జీవితాంతం పని చేస్తా. రాష్ట్రంలో పెట్టుబడులు లేవు, ఉద్యోగాలు లేవు. యువత నిరాశతో ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్తున్నారు. రాష్ట్రంలో ఎలాంటి అవకాశాలు లేవు. మీ జీవితాలను చీకటిమయం చేసిన జలగను ఇంటికి పంపాలి. జాబ్ కేలండర్ ఇస్తానన్నాడు, ఐదేళ్లు అయింది ఒక్క జాబ్ కేలండర్ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. యేటా డీఎస్సీ అన్నాడు పెట్టాడా, పోతూ పోతూ డీఎస్సీ అన్నాడు. జగన్ వేలకోట్లు సంపాదించాలి, ఆయన పక్కనున్న దొంగలు వందల కోట్లు సంపాదించాలి. కానీ యువతకు మాత్రం ఐదు వేలు జీతం ఇచ్చే ఉద్యోగం కావాలి అనేలా వుంది జగన్ ఉద్దేశ్యం అన్నారు. మొన్నొక మంత్రిని చూశా హొటల్ సప్లై చేస్తూ యువతను కూడా అలాగే చేస్తానని చెప్పాడు. సరసమైన ధరలకే జగన్ గంజాయి వదిలాడు. జె బ్రాండ్స్ తీసుకొచ్చాడు.

2

# బ్యాంకు ఆర్థిక లావాదేవీలపై నివేదికలు ఇవ్వాలి:కలెక్టర్

**విశాలాంధ్ర -చిత్తూరు**: సార్వత్రిక ఎన్నికలు -2024 దృష్ట్యా బ్యాంకులలో 10 లక్షలకు పైబడి జరిగే ప్రతి లావాదేవీ వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులుతో కలిసి బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న విడుదల కానున్నదని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వారి పేరు పై

2లో

# భారీగా వైకాపా సామగ్రి పట్టివేత

8లో...

## వైసీపీని భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి) బ్రెజిల్ నుండి 25 వేల కేజీల డ్రగ్స్ విశాఖ పోర్టుకు తీసుకొచ్చారు. మన రాష్ట్రంలోని యువతంతా ఆలోచించాలి. మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యత నాది. వైసీపీని చిత్తుగా ఓడించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. 2018లో గ్రూప్ వన్ కు నోటిఫికేషన్ ఇచ్చాను. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక విధానాలను మార్చి డిజిటల్ మూల్యాంకనం చేపట్టారు. నిరుద్యోగులు పోరాడారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో మాన్యువల్ గా చేయాలని చెప్పింది. కానీ వీళ్ల మనుషులకు ఉద్యోగాలు ఇవ్వాలని మాన్యువల్ మూల్యాంకనం చేశారని కోర్టుకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో కోర్టు వాతలు పెట్టింది. ఎన్నో ఏళ్లు చదివి మీరు ముందుకు వెళ్తే ఈ ప్రభుత్వం పోస్టులు అమ్ముకుంది. జగన్ ను హెచ్చరిస్తున్నా...యువతను భవిష్యత్తును నాశనం చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. ఏపీ గతంలో పెట్టుబడులకు చిరునామా. ప్రపంచమంతా నాడు తిరిగి రూ.16 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాను. అనంతజిల్లాకు కియా మోటార్స్ తెచ్చా మనదగ్గర తయారైన కార్లు ప్రపంచమంతా తిరుగుతున్నాయి. వీళ్లు వచ్చాక జాకీ పరిశ్రమ వాటా అడిగి తరిమేశారు. అమర్ రాజా పరిశ్రమను కూడా వేధించి తెలంగాణకు తరిమేశారు. ఈ రాష్ట్రంలో పుట్టిన వ్యక్తులను కూడా పెట్టుబడులు పెట్టనీయడం లేదు. ఐదేళ్లలో రాష్ట్రానికి రూపాయి పెట్టుబడి వచ్చిందా ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. కియాకు 650 ఎకరాలు ఇచ్చి వేల ఉద్యోగాలు తెచ్చాం. కియా కార్లు 12 లక్షలు రోడ్డు మీద తిరుగుతున్నాయి. కుప్పం గ్రానైట్ ఎంతో పేరుగాంచింది. 5 ఏళ్లుగా వైసీపీ నేతలు దోచుకుంటున్నారు. "వైసీపీని యువత భూస్థాపితం చేయాలి. నా మీద కేసుల మీద కేసులు పెట్టాను. మైనారిటీ సంక్షేమం కోసం కార్పొరేషన్ ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. నేను హజ్ హౌస్ లు కడప, విజయవాడలో నిర్మించా. మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చాం. రంజాన్ తోఫా ఇచ్చాం. దుల్హన్ కింద రూ.50 వేలు ఆర్థికసాయం అందించింది. ఈప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కపనైనా చేసింది. పార్లమెంట్ లో తెచ్చిన అన్ని పాలసీలకు వైసీపీ ముందుండి మద్దతు తెలిపింది. కానీ మేము రాష్ట్రాన్ని బాగుచేయడానికే పొత్తు పెట్టుకున్నాం. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశాడు అప్పుల అప్పారావు. వ్యవస్థలను సర్వ నాశనం చేశాడు. కేంద్రం సాయం లేకపోతే రాష్ట్ర ముందుకు సాగడం కష్టం అవుతుంది. రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. అమరావతిని నాశనం చేశారు. మహిళలపై దారుణాలు పెరిగాయి. వీటన్నింటినీ సరి చేయడానికే ఎన్డీయేలో చేరాం అని అని అన్నారు. సీట్లు కోసం కాదు...రాష్ట్రాన్ని కాపాడటానికి బాధ్యతగా కలిసి ముందుకు వస్తున్నాం. జెండాలు మూడు...కానీ మా అజెండా ఒక్కటే...అది ఏపీని కాపాడుకోవడమే. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలి.. అప్పుడే యువత భవిష్యత్తుగా బంగారం అవుతుంది. అధికారంలోకి వచ్చాక యువగళం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చేదాకా రూ.3 వేల భృతి ఇస్తాం. కుప్పంను బెంగులూరు, కోలార్, కృష్ణగిరితో అనుసంధానం చేస్తాం. ఏ రైలువచ్చినా కుప్పంలో ఆగేలా చేస్తాం. విమాశ్రయాన్ని కూడా నిర్మిస్తాం. అక్కడి నుండే వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు పంపవచ్చు. పాడి పరిశ్రమను ఇంకా అభివృద్ధి చేస్తాం. 20 అంశాలతో కుప్పం అభివృద్ధికి విజన్ రూపొందిస్తా. వైసీపీ నమ్ముకుంది రౌడీ ఇజాన్నే. వాలంటీర్లకు మనం వ్యతిరేకం కాదు. ఇంజనీరింగ్ చేసినవాళ్ల కూడా వాలంటీర్లుగా చేస్తున్నారు. వైసీపీ నేతలు చేయించే తప్పుడు పనులతో వాలంటీర్ల జైలుకు వెళ్లొద్దు. వాలంటీర్లు కూడా సమాజంలో భాగమే. వారిని కొనసాగించి మెరుగైన జీవితాన్ని అందిస్తాం. ఉద్యోగులకు జీతాలు ప్రజలు కట్టే పన్నుల నుండే వస్తాయి. రాజకీయ జోక్యం ఉద్యోగులు చేసుకోకూడదు. కరుడుగట్టిన వైసీపీ కార్యకర్తలు కూడా జగన్ కు ఓటేయరు. 2004లో కొత్తవాడు వస్తే ఇంకా బాగు చేస్తాడని అనుకుని ఓటేశారు కానీ ఏం జరిగింది.? మళ్లీ 2019లో దుర్మార్గుడు వచ్చి ఒక్క ఛాన్స్ అనడంతో ఐస్ అయ్యారు, నిజస్వరూపం చూపించి దాడులు, పిడిగుద్దులు గుద్దాడు. డ్రామాల్లో జగన్ నెంబర్ వన్. హంద్రీనీవా నీళ్లు అంటూ సినిమా సెట్టింగ్ వేసి గేటు బెట్టి బురద చేశారు. జగన్ వెళ్లిపోయాక గేటు పీకేశాడు, బురద ఆరిపోయింది. ఇంకో నాటకంతో మళ్లీ కొత్త బిక్షగాడు మళ్లీ వస్తాడు. వాళ్లు చేసిన అన్యాయాలు చూసి చిత్తుగా ఓడించాలి అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రాగానే 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం పెడతాం. ఇప్పుడు వదిలిన డీఎస్సీని కొనసాగిస్తే ఈ దుర్మార్గులు మళ్లీ మ్యానేజ్ చేసి వారికి అనుకూలమైన వారని నియమించుకునే ప్రమాదం ఉంటుంది. ఎన్నికల కమిషన్ కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలి. ద్రవిడ యూనివర్సిటీని ప్రక్షాళన చేసి అన్ని కోర్సులను ప్రవేశపెడతాం. కుప్పంను నాలెడ్జ్ హబ్ గా తయారు చేస్తా అని యువతకు నారా చంద్రబాబు హామీ ఇచ్చారు.

## బ్యాంకు ఆర్థిక లావాదేవీలపై నివేదికలు ఇవ్వాలి:కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)లేదా వారి ఏజెంట్ల పేరుపై ఖాతాలను ప్రారంభించే విషయంలో బ్యాంక్ వారు సహకరించాలని, అభ్యర్థులకు సంబంధించి నగదు బదిలీ సమయంలో సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల సంఘం విడుదల చేయడం జరిగిందని, బ్యాంకులలో 10 లక్షల పైగా లావాదేవీలు చేసే ఖాతాల మీద దృష్టి పెట్టి క్రమంలో అలా లావాదేవీలు నిర్వహించే ఖాతాల వివరాలను కమిటీకి అందజేయాలని అన్నారు. జిల్లాలో 24 బ్యాంకుల పరిధిలో 264 బ్రాంచ్‌లు ఉన్నాయని, ఆర్థిక లావాదేవీల విషయంలో సమాచారం అందించాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందని అన్నారు. జిల్లాలోని బ్యాంకులు తమ నగదు బదిలీలను ఇతర బ్రాంచ్ లకు చేసే సమయంలో ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందుగానే వారు సంబంధిత రిటర్నింగ్ అధికారి, పోలీస్ అధికా రులకు సమాచారం అందించి ఎటువంటి జాప్యం లేదా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. బ్యాంకర్లు నగదు బదిలీకి వాహనాలు మార్చకుండా ఉంటే వాహనాల నెంబర్లు ఇవ్వాలని, వాహనాలను మార్చి పంపినట్లయితే ఆ వివరాలను రిటర్నింగ్ అధికారి, పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని, క్యూ.ఆర్ కోడ్ ద్వారా అనుమతి పొందాలన్నారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకునేందుకు చుడా వైస్ ఛైర్మన్ విశ్వనాథ్ ను నియమించారు. అదేవిధంగా ఎక్స్ పెండిచర్ నిర్వహణ నోడల్ అధికారి కృష్ణారెడ్డికు లావాదేవీల సమాచారం పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్, జిల్లాలోని ఇతర బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

## ఉర్దూను రెండో భాషగా చేసిన ఘనత టీడీపీదే :చంద్రబాబు

- చంద్రబాబు నాయుడు - ఇఫ్తార్ విందులో పాల్గొన్న చంద్రబాబు
- ముస్లింల భద్రతకు బాధ్యత నాదీ అని ముస్లింలకు హామీ
- రాష్ట్రం అభివృద్ధి కి కేంద్ర సాయం అవసరంలి
- ఎన్నడూ లేని విధంగా జగన్ హయాంలో ముస్లింలపై దాడులు

విశాలాంధ్ర – కుప్పం : కుప్పం లో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాగళం కార్యక్రమంలో రెండు రోజులు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. కె వి ఆర్ మండపంలో సోమవారం రాత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రంజాన్ మాసం అంతా సూర్యాస్తమయం వరకూ నీళ్లు, ఆహారం తీసుకోకుండా కఠోరమైన దీక్షను ముస్లిం సోదరులు చేపడతారు అని, అలా పవిత్ర ప్రార్ధనలు చేసే ముస్లింలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని, 40 ఏళ్లుగా ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తున్నాం, ఉర్దూను రెండో భాషగా చేసింది టీడీపీనే అని అన్నారు. సమైక్యరాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా చేశాను. ముస్లింలో చాలా మంది పేదలు ఉన్నారని గుర్తించిన ఎన్టీఆర్ 1985లో దేశంలోనే మొదటిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించారు అని, హజ్ యాత్రకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు.హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టి విమాన సదుపాయాన్ని కల్పించాం , రాష్ట్రం విడిపోయాక కడప, విజయవాడలో హజ్ హౌస్ ల నిర్మాణం చేపట్టి 90 శాతం పూర్తి చేశాం. కానీ వాటిని ఈ వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదు. సమైక్య రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీని హైదరాబాద్ కు తెచ్చాం. విభజన తర్వాత కర్నూలుకూ తెచ్చాం. ఖురాన్ స్ఫూర్తితో పేద ముస్లింలైన 10 లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చాం. దుకాన్ మకాన్, దుల్హన్ పథకాలను ప్రవేశపెట్టాం. 33 వేల మందికి దుల్హన్ పథకం ద్వారా రూ.165 కోట్లు ఆర్థిక సాయం ఇచ్చిన ఏకైక పార్టీ టీడీపీ మాత్రమే అని అన్నారు. విదేశీ విద్య కింద 527 మంది విద్యార్థులను విదేశాలకు పంపించాం. ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం ఇచ్చింది టీడీపీనే. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించడంతో ఆత్మహత్య చేసుకుంది. ఎమ్మిగనూరులో హాజీరాబీ అనే ముస్లిం యువతిని కొందరు వైసీపీ గూండాలు అత్యాచారం చేసి చంపేస్తే పట్టించుకోలేదు. వి.కోటలో చదువుల తల్లి మిస్బా బాగా చదువుతుంది, కానీ వైసీపీ నేత కూతురు సెకెండ్ వస్తోందని మిస్బాకు టీసీ ఇవ్వడంతో ప్రాణాలు వదిలిపెట్టింది. ముస్లిం ఆడబిడ్డ బాగా చదువుకుంటే మనసు ఒప్పలేని దుర్మార్గులు వీళ్ల అని, కళ్యాణదుర్గంలో చాపిరి గ్రామంలో యువతిని మోసం చేసి చంపి నదిలో పడేశారు. దాచేపల్లిలో అలీషా మద్యం అమ్ముతున్నాడని నింద వేసి కొట్టి చంపేశారు. కడపలో అక్బర్ బాషాకు చెందిన భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్యకు యత్నించాడు. ముస్లిం యువకులపై పుంగనూరులో కేసులు పెట్టి 12 మందిని జైలుకు పంపారు. మసీదును కబ్జా చేస్తున్నారని పోరాడినందుకు నరసరావుపేటలో ఇబ్రహీంను నరికి చంపారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. 45 ఏళ్ల ట్రాక్ రికార్డు ఉన్న పార్టీ టీడీపీ. ఎన్డీయేలో ఉన్నప్పుడు కూడా గతంలో మీ హక్కులకు భంగం కలిగే చర్యలు ఏనాడూ చేయలేదు. మీ పిల్లల అభివృద్ధి కోసం కృషి చేశాం. పార్లమెంట్ లో అన్ని చట్టాలకు వైసీపీ ముందుండి మద్దతు ఇచ్చింది. రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం ఉంది. అందరిపై దాడులు చేస్తున్నారు..అందుకే నేను, పవన్ ఆలోచించి బీజేపీ ముందుకు రావడంతో పొత్తు పెట్టుకున్నాం. ముస్లింలకూ పనులు కావాలన్నా. అభివృద్ధి చెందాలన్నా కేంద్ర ప్రభుత్వ సాయం కావాలి అందుకే పొత్తు పెట్టుకున్నాం తప్ప మరో కారణం కాదు. 3 పార్టీలు రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తు పెట్టుకున్నాయి. నేను సీఎంగా ఉన్నంత కాలం మీకు అన్యాయం జరగదు. దుర్మార్గ ప్రభుత్వం వస్తే మీకూ భవిష్యత్తు ఉండదు. ముస్లింలు, క్రిస్టియన్లు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుంది. అందరినీ సమానంగా చూసి, అందరికీ సంక్షేమాన్ని అందించే ఏకైక పార్టీ టీడీపీ అని బాబు. అన్నారు . ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలన్నదే నా తపన. ముస్లింలకు ఏం కావాలన్నా నేను ముందుంటా. ముస్లిం సోదరులు ఏదీ మనసులో పెట్టుకోకుండా ముందుకు రావాలి. ముస్లింల భద్రతకు నాది బాధ్యత అని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు.

## టీడీపీతోనే యువతకు బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీతోనే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని, తన తండ్రి పులివర్తి నాని చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తారని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మంగళవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, దోర్నకంబాల పంచాయితీలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు రక్షణ, యువత భవిష్యత్తు టీడీపీ ధ్యేయం

### గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలి

### మార్పు రావాలంటే పులివర్తి నాని గెలవాలి

విశాలాంధ్ర – చంద్రగిరి: నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారం చేపట్టాక మహిళల భద్రత గాల్లో దీపంలా తయారైందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. రెండవ రోజైన మంగళవారం సప్తగిరి కాలనీ పంచాయితీలో "మహిళ శక్తికి అండగా.. రక్షణ, స్వయం ఉపాధి ధ్యేయంగా" కార్యక్రమంలో భాగంగా మహిళలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ మంగళం పరిసర ప్రాంతాల్లో మహిళలకు, యువతులకు రక్షణ కరువైనట్లు నా దృష్టికి వచ్చిందన్నారు. చంద్రగిరిలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని గంజాయి విక్రయిస్తూ ఎమ్మెల్యే అనుచరులు పట్టుబడిన, కొంగవారిపల్లిలో ఓ మైనర్ బాలిక ను హత్య చేసినా, మత్తులో ప్రజలపై విచక్షణ రహితంగా దాడులు చేస్తున్న ఈ ప్రభుత్వంలో ఒక్క కేసు నమోదు కాలేదన్నారు. ఫోన్ చేస్తే గంజాయి డోర్ డెలివరీ చేసే స్థాయిలో వ్యాపారం సాగుతున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులను టార్గెట్ గా చేసుకుని గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఆరోపించారు. పిల్లల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేయడంతో కొన్ని సంఘటనలు బయటకు రావడం లేదన్నారు. యువత తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గంజాయి విక్రయాలు కూకటివేళ్లతో సహా పెకిలించాలంటే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ని గెలిపించాలని కోరారు. 2019 ఎన్నికల్లో ఉమ్మడి శెట్టి పల్లె పంచాయతీ ప్రజలకు స్థానికంగా సీసీ రోడ్లు, తెలుగుగంగనీరు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి పులివర్తి నాని జీవో తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం మారడంతో జీవోను బుట్టదాఖలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు అవకాశం ఇచ్చినా ఎమ్మెల్యే నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అసలు అభివృద్ధి ఊసే లేకుండా చేశారని మండిపడ్డారు. విజ్ఞులైన ఓటర్లు బాధ్యతతో ఆలోచించి పులివర్తి నానిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారధి కే రాజ్యాధికారం

### తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - చంద్రగిరి: జై జగన్.. ఇదే మన నినాదం అంటూ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సంక్షేమ సారధి కే తిరిగి పట్టం కడతారని స్పష్టం చేశారు. మంగళవారం చంద్రగిరి మండలంలో పార్టీ కేడర్ తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అవలంబించాల్సి న పరిస్థితులను విశదీకరించారు. ఈ ఐదేళ్ల సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను మీ పరిధిలో ప్రజలకు మరోమారు గుర్తు చేయాలని వివరించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ వైఎస్ఆర్‌సీపీ వెంట ఉన్నారు. సుపరిపాలన ను అందిస్తున్న సీఎం జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పోలింగ్ బూత్ నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మస్తాన్, చంద్రగిరి డివిజన్ పార్టీ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను టెర్రరిస్టులు, స్లీపర్ సెల్స్ అనటం బాధాకరం

## ఎమ్మెల్యే ఎన్. వెంకటే గౌడ

**విశాలాంధ్ర - పలమనేరు :** పేదల ఇంటి వద్దకే వెళ్ళి నిస్వార్థంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని చేర వేస్తున్న వాలంటీర్లను టెర్రరిస్టులు, స్లీపర్ సెల్స్ అంటూ శ్రీకాళహస్తి టీడీపీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించడం చాలా బాధాకరం మని పలమనేరు ఎమ్మెల్యే ఎన్. వెంకటే గౌడ పేర్కొన్నారు.మంగళవారం పట్టణం లోని వైసిపి కార్యాలయంలో తమ నాయకులు తో కలిసి శ్రీకాళహస్తి టిడిపి ఇంఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి వాలంటీర్లు పై చేసిన వ్యాఖ్యలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాలంటీర్లు పై చేసిన వ్యాఖ్యలు అందులో ఏమాత్రం నిజం లేదని బరితెగింపు వ్యాఖ్యలను ఖండిస్తున్నన్నారు. ఆయన కేవలం రాజకీయ లబ్ది కోసం అలా మాట్లాడడం జరిగిందన్నారు.నవరత్నాల పథకాలు, పరిపాలన సంస్కరణలను వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే "వాలంటీర్ వ్యవస్థ". చంద్రబాబు పాలనలో ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీలు ఆ పార్టీ అధికారం నుంచి దిగిపోవడానికి కారణమయ్యాయి. 2019లో మనం ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ మన ప్రభుత్వం ప్రతి ఎన్నికల్లో ఘనవిజయానికి కారణం అయింది. ప్రజలకు మంచి జరిగితే పచ్చమూక సహించలేకపోతున్నారు. ఈరోజు మనమంతా చూస్తున్నాం. ప్రజలకు మేలు చేస్తున్న వాలంటీర్లపై, వాలంటీర్ వ్యవస్థపై కొంతమంది నరరూప రాక్షసులు ఎలా నీచాతినీచంగా దాడి చేస్తున్నారో! వీరి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకి మంచి చేసే ఈ వ్యవస్థను రద్దు చేస్తారన్నారు. రాష్ట్ర ప్రజలంతా మళ్లీ ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి తీసుకొస్తారు! మళ్లీ జన్మభూమి కమిటీల్లాంటి వ్యవస్థను తీసుకొచ్చి, పెత్తందారులకు లంచాలు ఇచ్చి పనులు చేయించుకునే పాత పద్ధతికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రజలంతా ఒక్కసారి ఆలోచన చేయండి మనకి ఎలాంటి వ్యవస్థ కావాలి అని నిర్ణయించుకునే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న వాలంటీర్ వ్యవస్థపై నీచమైన మాటలతో విరుచుకుపడుతున్న కొంతమంది రాజకీయ నాయకులకి ఏవిధంగా బుద్ధి చెప్పాలో మీరే నిర్ణయించండన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మురళి కృష్ణ, మండి సుధా, ప్రహ్లాద, రహీంబాషా,శ్యామ్ సుందర్ రాజ్,నాగరాజు , గిరిరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యువత భవితను చిదిమేస్తున్న జగన్ డ్రగ్స్ మాఫియా

## టీడీపీ మహిళా నాయకుల ధ్వజం

**విశాలాంధ్ర - గూడూరు :** జగన్ డ్రగ్ మాఫియా యువత భవితను చిదిమేస్తోందని టీడీపీ మహిళా నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం వైసీపీ ప్రభుత్వ తీరుకు నిరసనగా మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మాట్లాడుతూ గుండాల లీలావతి, పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి మాట్లాడుతూ టిడిపి హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో మొదటి స్థానంలో ఉన్న ఏపీని జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణాలో మొదటి స్థానానికి చేర్చారన్నారు. విశాఖను స్టేట్ క్యాపిటల్ గా మారుస్తానని చెప్పి డ్రగ్ క్యాపిటల్ గా మార్చారని మండి పడ్డారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఇప్పుడు ఏకంగా డ్రై ఈ సెట్ తో కలిపి 50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫెటమిన్, మెస్కిలిన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సిబిఐ తన నివేదికలో పేర్కొందని తెలిపారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే దొరుకుతున్నాయని, కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్ళు ప్రజల ఇళ్లు, ఒళ్ళు జగన్ నాశనం చేశాడన్నారు. ఇప్పుడు గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రాన్ని డ్రగ్స్ కేపిటల్ గా మారుస్తున్నారని, జగన్ రెడ్డి దోపిడిని యువత ప్రశ్నించకుండా నిలదీయకుండా ఉండటం కోసం మత్తులో దించి గేమింగ్ , క్యాసినోతో యువత భవితను నిర్వీర్యం చేస్తూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో దీనికి తగిన మూల్యం జగన్ రెడ్డి చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఉద్దేశ్యపూర్వకంగా తెలుగు దేశం పార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారంటే జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతకైనా దిగజారుతుందనడానికి ఇదొక ఉదాహరణని అన్నారు. డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉందని అందుకే వైసిపి నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రాంతీయ పార్టీకి చెందిన ఎంపి విజయ సాయిరెడ్డి బ్రెజిల్ దేశాధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. నేడు బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్ కంటైనర్ తో జగన్ అండ్ కో మోసం బట్టబయలయిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, కార్యదర్శి గుండాల భారతి, శ్రీపతి నరసమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ళ సుబ్బమ్మ, పట్టణ అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, రూరల్ అధ్యక్షురాలు మల్లి శ్యామల, మాజీ కౌన్సిలర్లు కొడిపర్తి కల్పన, కస్తూరి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వైఎస్సార్సీపీలోనే పెద్దపీట

## -డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**విశాలాంధ్ర-కార్వేటినగరం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువతరానికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని టీకేఎం పేట గ్రామం నుంచి 30 మంది యువత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. దీంతో పార్టీ తీర్థం పుచ్చుకున్న యువత జైజగన్, జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి యువతకు ప్రాధాన్యత కల్పించి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందన్నారు. సీఎం జగనన్న నవరత్నాల పేరుతో కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమాలు అందించి పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేశారని, అందుకే యువతరం నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వలసలు వస్తున్నారని గుర్తు చేశారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఒక ఆర్థిక నేరస్థుడని, అలాగే గంజాయి తరలింపులో కూడా ముద్దాయి అన్నారు. ట్రిబుల్ ఇంజన్ పార్టీగా ఎన్నికల్లోకి వస్తున్న టీడీపీకి వచ్చే ఎన్నికల్లో ఘోరపరాజయం తప్పదన్నారు. అనంతరం వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్న కడప రవి మాట్లాడుతూ టీడీపీకి అది నుంచి పార్టీ గెలుపుకోసం కృషి చేశామని అయినా గుర్తింపు లేక పోవడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. అనంతరం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ తమపై అభిమానంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, యువత అభివృద్ధే తమ ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎంపీపీ లతబాలాజీ, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీటీసీ ధన్రాజ్, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, మాజీ సర్పంచ్లు కుప్పారెడ్డి, రంగయ్య ఆధ్వర్యంలో రఘు, శంకరయ్య, రాము,రవీంద్రబాబు, దూరవాసులు, మురగేశం, విజయ్, మునిరత్నం,భరత్, రూపేష్,శివప్రసాద్, ప్రదీప్, ప్రశాంత్, లోకేష్, నరేష్, కార్తీక్ పలువురు పార్టీలో చేరారు.

# పుంగనూరులో పెద్దిరెడ్డిని ఓడించడమే లక్ష్యం

## -రామచంద్రయాదవ్

**విశాలాంధ్ర-చిత్తూరు :** చౌడేపల్లి మండలం లో పర్యటించిన భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ బస్టాండ్ కూడలిలో మాట్లాడుతూ జగన్,పెద్దిరెడ్డి ఐదేళ్లుగా అరాచకాలు, అవినీతికి పాల్పడ్డారని,ప్రశ్నించిన వాళ్ళపై తప్పుడు కేసులు పెట్టిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని,పుంగనూరు నియోజక వర్గం లో ప్రజాస్వామ్యం ఉందాని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆరోపించారు. పుంగనూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఓడించటమే తన లక్ష్యమని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నాడు. ప్రజలంతా తమను ఆదరించి గెలిపించాలని రామచంద్ర యాదవ్ కోరారు.తమ పార్టి కి ఒక అవకాశం ఇస్తే ప్రతి రైతుకు ఒక పాడి ఆవును ఇస్తానని తెలియజేశారు.అంతేకాకుండా నియోజక వర్గం లోని ఆరు మండలాలలో మండలానికి ఒకటి చొప్పున పాలడైరీ ఏర్పాటు చేస్తామని,యువతకు ఉపాధి కొరకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్ళ రాష్ట్రాన్ని లూటి చేసి, రాష్ట్రంలో ఏమైనా మిగిలి ఉంటే దోపిడికి చేయడానికి ఇంకొక్కసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని ప్రజలను మభ్యపెట్టే యోచనలో జగన్ ఉన్నారని మండిపడ్డారు. మంత్రి పెద్దిరెడ్డి బినామీల ఆధీనంలో షిర్డీ సాయి ఎలక్ట్రికల్ కంపెనీ పనిచేస్తోందని రామచంద్ర యాదవ్ ఆరోపించారు. గత ఐదేళ్లుగా ప్రాజెక్ట్?లలో సీఎం జగన్ వేల కోట్ల రూపాయలు అవినీతికి,ఏకంగా ప్రాజెక్టుల నిర్మాణం లో గ్రీన్ ట్రిబుటల్ వందకోట్లు ఫైన్ వేసిందని ఆరోపించారు.

# మూడు తలలున్న వింత దూడ జననం

**విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు :** గంగాధర నెల్లూరు మండలం బుక్కాపట్నంలోని జిలేబి అనే రైతు ఇంట ఉన్న పశువు మంగళవారం వింత దూడకు జన్మనిచ్చింది. జిలేబి అనే రైతు ఇంట రెండు పశువులు ఉండగా. అందులోని ఓ పశువు మూడు తలలు, మూడు నోళ్లు, మూడు నాలుకలతో కలిగిన పళ్ళు ఉన్న ఒక వింత దూడకు జన్మనిచ్చింది. దీన్ని గుర్తించిన ఆ రైతు ఇంట్లోని కుటుంబ సభ్యులు మొదట భయభ్రాంతులకు గురయ్యారు. ఈ వింతను చూడటానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

# పోలీసుల రక్షణ కోరిన ప్రేమ జంట

**విశాలాంధ్ర-చౌడేపల్లి :** ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నాం మాకు రక్షణ కల్పించాలని కోరుతూ ఓ ప్రేమ జంట స్థానిక పోలీసులను ఆశ్రయించింది వారి కథనం మేరకు... చౌడేపల్లి మండలం చారాల పంచాయతీ ఓదులుపేటకు చెందిన సికీర్తి అదే గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి గత ఆరు నెలలుగా ప్రేమించుకుంటున్నారు తాము మేజర్లు కావడంతో ఈనెల 20న ఇరువురం వెళ్లి పెళ్లి చేసుకున్నామని కీర్తి తెలిపింది తన కుటుంబ సభ్యులు బంధువులతో తనకు భర్త రాజశేఖర్ రెడ్డికి ప్రాణహాని ఉందని వారి నుంచి రక్షణ కల్పించాలని పోలీసులను ప్రేమ జంట పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు వారు ఇరువురు మేజర్లు కాబట్టి ఇరుకుటుంబాల వారిని పిలిపించి విషయం తెలియజేశారు.వారు మేజర్లు కాబట్టి వారికి ఎటువంటి సమస్యలు సృష్టించకూడదని ఇరువురి తల్లిదండ్రుల వద్ద వ్రాతపూర్వకంగా స్టేట్ మెంటును తీసుకొని వారిని ఇంటికి పంపించారు.

# బాలసదన్ లో న్యాయవాది సాయి కృష్ణా రెడ్డి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు రెండవ పట్టణం నరసింగరావుపేటలో ఉన్న బాలసదన్ లో మంగళవారం గూడూరుకు చెందిన న్యాయవాది చిల్లకూరు సాయి కృష్ణా రెడ్డి జన్మదిన వేడుకలు అనాధ చిన్నారుల నడుమ నిర్వహించారు. చిన్నారులకు స్వీట్లు, వస్తు సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలసదన్ ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు.

**In The Court of the IV Additional District Judge: Tirupati**

**O.E.P.No. 38/2023, O.S.No.12/2018**

V.Saradamma ...Petitioner/D.Hr

Vs

K.Chandrasekhar ...Respondent/J.Dr

**Notice to Respondent/J.Dr**

K.Chandrasekhar S/o K.Venkatramaiah, residing at D.No.8-37, Anantasayanam Colony, Tirupati.

To take notice in the above Sale Execution Petition filed by the Decree Holder against you and that date of hearing for appearance has been fixed on 22nd day of April 2024. If no appearance is made either in person or through your counsel, the matter will be decided exparte.

**Hearing Date: 22.04.2024**

**K.S.VASU**

Counsel for Decree Holder

498, Reddy & Reddy Colony, Tirupati

# టిడిపిలో చేరిన ఆర్వీటి బాబు

విశాలాంధ్ర - పుంగనూరు: సమాజ సేవకులు వైసిపి యువ నాయకులు ఆర్వీటి బాబు సోమవారం రోజు రాత్రి కుప్పంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరారు. ఆయనను నారా చంద్రబాబు నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వైసిపి పార్టీ చేస్తున్న దుర్మార్గాలు అరాచక పాలన నచ్చకపోవడం వల్ల వైసీపీ నేతలే టిడిపి పార్టీలో చేరామన్నారు,.. పుంగనూరులో టిడిపి పార్టీలో చేరిన ఆర్వీటి బాబుకి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఆయన రాబోయే 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన ఆర్వీటి బాబు మాట్లాడుతూ టిడిపి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. టిడిపి గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి చల రామచంద్రారెడ్డి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్చం నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొట్టే హేమంత్ రాయల్

విశాలాంధ్ర- తిరుపతి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ ఆధ్వర్యంలో టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ దుస్సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ తీర్థం పుచ్చుకున్న వేనాటి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ పాలక మండల సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి మంగళవారం కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయం నందు సీఎం జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా వైసిపి కండువా కప్పుకొని వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం నుండి వైసీపీలోకి వెళ్లడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు వేనాటి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. వీరితోపాటు ఎన్ డి సి సి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థాన ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వెంకటగిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

# వైఎస్ఆర్సీపీలో వలసల జోరు

### పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ఏళ్లుగా టీడీపీలో కొనసాగిన కుటుంబాలు నేడు సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్ఆర్సీపీ లో చేరుతున్నారు. ప్రజలకు మంచి చేసే పార్టీ సిద్ధాంతాలను తాము కూడా మంత్ర ముగ్దులయ్యామని వైఎస్ఆర్సిపిలో చేరిన టి.కుమ్మర పల్లికి చెందిన టీడీపీ నాయకులు తెలిపారు. మంగళవారం తుమ్మలగుంట తుడా ఛైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాసం వద్ద పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి నాయకుడు మునుపెన్నడూ చూడ లేదన్నారు. తన సంపాదనలో 70 శాతం ప్రజలకు ఖర్చు చేయాలనుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో తరిస్తున్న చెవిరెడ్డి కుటుంబం వెంట నడిచేందుకు నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్ఆర్సీపీ లో చేరిన వారిలో శంకర్, రెడ్డప్ప, కరిముల్లా, భాస్కర్, ఇమావల్లీ, నరేష్, రెడ్డప్ప తదితరులు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కొండా రెడ్డి, అక్బర్ ఖాన్, ఖదీర్ అహ్మద్, ఇర్ఫాన్, బావాజీ, భాస్కర్ రెడ్డి, రియాజ్, ఇస్మాయిల్, విజయ్, రాజేష్,ద్వారకానాథ్ రెడ్డి, అన్వార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత కుమ్ములాటలో టిడిపి అభ్యర్థి విజయానికి ఎదురుదెబ్బ?

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు నియోజకవర్గం టిడిపి పార్టీలో అంతర్గత కుమ్ములాటలు తారాస్థాయికి చేరుకుంది.గత ఐదేళ్లుగా రాష్ట్రంలో టిడిపి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న అధికారపక్షం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల మధ్య ఎండగట్టడంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి నేతలు సరైన పాత్ర పోషించడంలో వైఫల్యం చెందినట్టు పలువురు భావిస్తున్నారు.అదే సమయంలో ఇక్కడ టిడిపి పార్టీలో గ్రూప్ రాజకీయాలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్ర హైకమాండ్ పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమాలు కూడా రెండు వర్గాలుగా విడిపోయి నిర్వహించిన విషయం గమనార్హం.ఇందులో భాగంగా సత్యవేడు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ ఆధ్వర్యంలో గత రెండేళ్లుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించగా మరోపక్క టిడిపి సీనియర్ నాయకుడు జెడి రాజశేఖర్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సత్యవేడు ఎమ్మెల్యేగా కొనసాగిన కోనేటి ఆదిమూలం కు అన్యూహంగా టికెట్టు కేటాయింపులో వైఎస్ఆర్సిపి రాష్ట్ర హై కమాండ్ ఎమ్మెల్యే సీటు ఇవ్వడానికి నిరాకరించి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతోపాటు సత్యవేడు అసెంబ్లీ స్థానానికి పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని టిడిపి అధినేతలను అభ్యర్థించారు. అనుకోని విధంగా సత్యవేడు అసెంబ్లీ స్థానానికి టిడిపి తరఫున కోనేటి ఆదిమూలం అభ్యర్థిగా ఆయన పేరును టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు.దీంతో సత్యవేడు టిడిపిలో రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా తారుమారు అయ్యాయి.ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ కూడా ప్రకటించడంతో తనను పార్టీ గుర్తించకపోవడంతో టిడిపి సీనియర్ నాయకుడు జెడి రాజశేఖర్ పార్టీపై తిరుగుబాటు ఎగరవేశారు. క్రమంలోనే కుటుంబ సభ్యులతో కలిసి జెడి రాజశేఖర్ సత్యవేడు మండలం ఆరూరులో ఎన్నికల ప్రచారానికి తెర తీశారు.అయితే టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలాంను ఎలాగైనా ఓడించడానికి జిల్లాకు చెందిన ఓ మంత్రి శపథం పూనినట్లు సమాచారం. ఇందులో భాగంగానే టిడిపి తిరుగుబాటు నాయకుడు ఒకరిని రంగంలోకి దింపినట్లు ప్రచారం జరుగుతోంది.ఇందుకు అవసరమైన వనరులు కూడా సమకూర్చినట్లు విశ్వసనీయ సమాచారం.తద్వారా టిడిపి ఓట్లను చీల్చడం వల్ల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నూక తోటి రాజేష్ గెలుపుకు బాటలు వేయడంతో పాటు ప్రత్యర్థి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలంను చిత్తు చేయవచ్చని వైఎస్ఆర్సిపి పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తుంది.ఇది ఇలా ఉండగా ఈ నాలుగేళ్లలో నియోజకవర్గంలోని పలు మండలాల్లో టిడిపి నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించేటట్టు చేసిన అధికార పక్షం చెందిన కోనేటి ఆది మూలం కు టిడిపి అభ్యర్థిగా హై కమాండ్ ప్రకటించడంతో స్థానిక నేతల కు మింగుడు పడలేదు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం అయితే ఆయనకు మద్దతుగా తాము పని చేయలేము అని ఇప్పటికే నియోజకవర్గంలోనే పలు మండలాల్లో నాయకులు కార్యకర్తలు బయట వచ్చి సమావేశాలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం సరవేగంగా రంగప్రవేశం చేసి అసంతృప్తి నాయకులను కార్యకర్తలను బుజ్జగించే పనిలో పడ్డారు.అయితే ఒకపక్క టిడిపిలో తిరుగుబాటు నాయకుడు జెడి రాజశేఖర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ పల్లెల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోపక్క ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభ్యర్థిత్వం పట్ల అసంతృప్తి జ్వాలతో రగులుతున్న కార్యకర్తలు నాయకులు ఎటు వెళ్లాలో తేల్చుకోలేని పరిస్థితిలో పడ్డారు.దీంతోపాటు పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ కష్టకాలంలో పార్టీ జెండాను మోస్తూ వచ్చిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ హెలెన్కు ఈసారి టికెట్టు కేటాయించే విషయంలో రాష్ట్ర హై కమాండ్ మొండి చెయ్యి చూపడాన్ని పార్టీ నేతలు పలువురు జీర్ణించుకోలేకపోతున్నారు.కనీసం పార్టీ సభ్యత్వం తీసుకోకుండా కండువా కప్పుకోకుండా కప్పదాటు వేసిన ఎమ్మెల్యే ఆదిమూలం ను టిడిపి అభ్యర్థిగా ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటి అని స్థానిక నాయకులు పలువురు ప్రశ్నిస్తున్నారు.అయితే ఏది ఏమైనా టిడిపిలో ప్రస్తుతం జరుగుతున్న అంతర్గత కుమ్ములాటల నేపథ్యంతో పాటు తిరుగుబాటు నాయకుల ఎన్నికల ప్రచారం, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం పట్ల అసంతృప్తి తదితరాంశాలు సత్యవేడులో టిడిపి విజయ అవకాశాలు ఏ మేరకు ఉంటుందన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఐదేళ్లపాటు సత్యవేడు టిడిపిలో అంతర్గత కుమ్ములాటలు కొనసాగుతున్న దీన్ని సక్కదిద్దుటలో టిడిపి హైకమాండ్ ఏనాడు ప్రయత్నించిన దాఖలాలు కనిపించడం లేదు.టిడిపికి కంచుకోటగా ఉన్న సత్యవేడు మరి ఈసారి గెలుపు అవకాశాలు టిడిపికి ఎలా ఉంటుందో అన్నది చూడాల్సి ఉంది.

# ఎన్నికల నిర్వహణకు సహకరించండి

## : రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : జరగబోవు ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నియమ నిబంధనలను రాజకీయ పార్టీలు తప్పని సరిగా పాటించాలని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలియజేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీలు సహకరించాలన్నారు. రాజకీయ సమావేశాలకు, ర్యాలీలకు, వినియోగించే వాహనాలకు కూడా తప్పని సరిగా అనుమతులు పొందాలన్నారు. ఎవరి ఓటు అయిన తాజా జాబితాలో లేకపోతే ఏప్రిల్ 15 లోపు తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకొంటె, ఆ ఓటును తిరిగి కల్పించడం జరుగుతుందని ఒక ప్రశ్నకు జావాబుగా తెలపడం జరిగింది. ఎన్నికల నిబందనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రవర్తిస్తే ఎన్నికల కమిషన్ చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటుందని తిరుపతి రిటర్నింగ్ అధికారి, కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు రిట్నరింగ్ అధికారులు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటసూర్య నారాయణ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిటి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులకు న్యాయం చేయండి -కోట చంద్రశేఖర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాయీ బ్రాహ్మణులకు న్యాయం చేయాలని ఆ కుల సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనరు కోట చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం విజయవాడలో టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనరు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కలసి నాయీ బ్రాహ్మణుల సమస్యలు గురించి వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పాలనలో కార్పొరేట్ సంస్థలు జొరబడి దాని మీద ఆధారపడి జీవిస్తున్న లక్షలాది నాయీ బ్రాహ్మణ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో నాయీ బ్రాహ్మణుల జీవితాలను అభివృద్ధి పరిచే అనేక పథకాలను పొందుపరచారని నాయీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి అభ్యర్థి



విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణ క్లస్టర్, యూనిట్, వార్డ్ ఇంఛార్జ్లతో ఎన్నికల కార్యాచరణ పై ప్రత్యేక సమావేశమైన నియోజకవర్గ అభ్యర్థిని కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియ వెంకటగిరి పట్టణములోని పార్టీ కార్యాలయము నందు పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎన్నికల కార్యాచరణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

### సవాళ్లు ప్రతి సవాళ్లుతో రక్తి కడుతున్న
# నాయుడుపేట రాజకీయం

**విశాలాంధ్ర – నాయుడుపేట :** నాయుడుపేటలో తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య సవాళ్లు ప్రతి సవాళ్లతో రాజకీయాలు రక్తి కడుతున్నాయి.సోమవారం నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ తననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్డీసీసీ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పై పలు ఆరోపణలు చేశారు.దీనికి ప్రతిగా మంగళవారం స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయంనందు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్ లో రఫీ పై విరుచుకుపడ్డారు. నాయుడుపేట మున్సిపాలిటీ మరో వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ,నేను రాజీనామా చేసి ప్రజా తీర్పుకి సిద్ధం,నీవు సంసిద్ధమా అంటూ రఫీని సవాల్ చేశారు. సత్యనారాయణరెడ్డి వయసుకు గౌరవం ఇవ్వాల్సింది పోయి, అతని అనారోగ్యం గురించి మాట్లాడడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో చావు బతుకుల మధ్య నీవు అల్లాడుతుంటే,నిన్ను కాపాడిన వ్యక్తి కిలివేటి సంజీవయ్యే అని అన్నారు.అనంతరం నాయుడుపేట పట్టణ యూత్ ప్రెసిడెంట్ పాలేటి నాగార్జున మాట్లాడుతూ,తెలుగుదేశంపార్టీ నందు చేరి ఆపార్టీలో ,తన పరపతి పెంచుకోవడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం రఫీకి తగదని అన్నారు. జెసిఎస్ టౌన్ అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది చదలవాడ కుమార్ మాట్లాడుతూ ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయని,వ్యక్తిగత దూషణలకు దిగవద్దని రఫీకి హితోపలికారు.

### పాపం ఆదిమూలం ది
# శాపం నూకతోట రాజేష్ కి
### దళితులకు హామీ ఇచ్చిన అభ్యర్థి

**విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ** :- ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కుక్కంబాకం గ్రామంలో మంగళవారం సత్యవేడు నియోజకవర్గ అభ్యర్థి నూక తోట రాజేష్ కు దళితులకు జరిగిన అన్యాయం గూర్చి వివరించారు, గత ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేసిన పాపానికి దళితులకు త్రీవరమైన అన్యాయం జరిగిందని వివరించారు, ప్రచారంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి తో కలసి ఎమ్మెల్యే దళితుల కు అన్యాయం జరిగే విధంగా సహకారమందించారన్నారు, కుక్కంబాకం సర్వే నెంబర్ 81 లో మిగులు భూమిని గత పది సంవత్సరాలుగా సాంగ్ చేసుకుంటు న్నామన్నారు అయితే మండల పార్టీ కన్వీనర్ సాగు చేసుకుంటున్న భూములకు రాజకీయ పలుబడుతూ పట్టాలు ఇవ్వనీయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు, ఎమ్మెల్యే సహాయంతో రెవెన్యూ సిబ్బంది చేత కేసులు బనాయించే విధంగా దళితుల అవేదన వ్యక్తం చేశారు. దీనిపై సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి, నూకతోటరాజేష్ లు అధికారంలోకి వచ్చిన వెంటనే భూ సమస్య పరిష్కరించి పట్టాలిస్తామని గుడిలో సత్యాలు చేయించారు, దీంతో దళిత మహిళలు శాంతించారు ప్రచారం ఊపందుకుంది. ఇంత జరగడానికి కోనేటి ఆదిమూలం చేసిన పాపం అభ్యర్థి నూక తోటకి శాపంగా మారింది.

## మొదటి స్థానంలో మదర్ థెరిసా విద్యార్థులు

**విశాలాంధ్ర– గంగవరం:**మండలం లోని మదర్ థెరిసా యం బీ ఏ విద్యార్థులు జిల్లా లో జరిగిన పోటీల్లో విజేతలు గా నిలిచి నట్లు కళాశాల కార్సుస్పాండ్ రవీంద్ర బాబు తెలిపారు. చిత్తూరు లోని వేము,తిరుపతి వేము కళాశాలలో జరిగిన పేపర్ వర్క్ పోటీల్లో కళాశాలలో జరిగిన పోటీల్లో మొదటి, రెండవ బహుమతి సాధించినట్లు అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రతేకంగా అభినందనలు తెలిపారు.

# పెయిడ్ న్యూస్‌పై నిశిత పరిశీలన :జిల్లా ఎన్నికల అధికారి

**విశాలాంధ్ర –చిత్తూరు:** సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యం లో వివిధ ప్రసార మాధ్యమాలలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్ పై నిశిత పరిశీలన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సచివాలయం లోని స్పందన హాల్ నందు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బంది తో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పెయిడ్ న్యూస్ కు సంబంధించి వివిధ ప్రసార మాధ్యమాలలో వస్తున్న వార్తలను పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీ లు అభ్యర్థుల పై వస్తున్న అడ్వర్టైజ్మెంట్ లను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ప్రైవేట్ ఎం ఎఫ్ లలో ప్రసారాల కొరకు ఎన్నికల కోడ్ అమలు రోజు నుండి, ప్రింట్ మీడియాలో ప్రకటనల కొరకు పోలింగ్ ముందు రోజులు, పోలింగ్ రోజున ప్రకటనల కొరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రసార అనుమతుల కొరకు వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్ లను ఎన్నికల నిబంధనల మేరకు ఉన్నవి లేనివి పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రీ సర్టిఫికేషన్ కొరకు వచ్చే దరఖాస్తులను వరుస క్రమం ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంసిఎంసి అనుమతులు లేకుండా ప్రసారం చేసే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా ఎన్నికల అధికారి వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి ఆర్ ఓ బి. పుల్లయ్య, ఎం సి ఎం సి నోడల్ అధికారి బి. నాగేశ్వర రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం
### -బొజ్జల బృందమ్మ

**విశాలాంధ్ర–శ్రీకాళహస్తి:** మహిళల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ అన్నారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలులో మంగళవారం మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళలు తెలుగుదేశం ప్రభుత్వంలో గౌరవంగా ఉండేవారన్నారు. గోపాలన్న మహిళలకు శ్రీకాళహస్తిలో ఉన్నత స్థానం కల్పించారని గుర్తుచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.1,500లు...ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు... చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారు. ఇక డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు వారి సొంత గా నిలబడానికి తోడ్పడింది కూడా నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో గోపాలన్న ఆశయ సాధన కోసం మహిళా స్వేచ్ఛ కోసం టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయుడు, బొల్లినేని జగన్నాథంనాయుడు, మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు కృష్ణవేణి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి ద్రోహం చేస్తే పుట్టగతులు ఉండవు
### : నేదురు మల్లి వర్గీయులు ఫైర్

**విశాలాంధ్ర–వెంకటగిరి:** వైసీపీ పార్టీకి అన్యాయం చేస్తే కలిమిలికి మెట్టుపూరుకి పుట్టగతులు ఉండవని నేదురు మల్లి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కలిమిలి రాంప్రసాద్ రెడ్డిని మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని హెచ్చరించారు ఈ సందర్భంగా రాపూర్ నాయకులు నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీకి క్రమశిక్షణ కలిగిన నాయకులు అవసరమని క్రమశిక్షణ లేని వారిని వారు ఎంత కోటీశ్వరులైనా ఎంత బలవంతులైన అవసరం లేదని వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు పార్టీలో ఉంచకూడదు అని సాక్షాత్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏరియా కోఆర్డినేటర్లను ఇప్పటికే ఆదేశించి ఉన్నారని కావున క్రమశిక్షణతో పని చేస్తే ఎప్పటికైనా పదవులు వస్తాయని వైయస్సార్సీపీ పార్టీని నాశనం చేయాలని చూస్తే మీరే నాశనం అయిపోతారని హెచ్చరించారు అనంతరం వైసీపీ నాయకులు ఎల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ బావగారు మెట్టుకురు ధనుంజయ రెడ్డి 2019లో పార్టీలో చేరారని అంతకుముందు ఆనం అనుచరుడిగా కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలో పనిచేశారని ఈయన ఏదో 14 సంవత్సరాలు పార్టీలో పనిచేసినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అలాగే 14 సంవత్సరాలుగా పార్టీని ఉద్ధరించానని చెప్పుకుంటున్న కలిమిలి రాంప్రసాద్ రెడ్డి తో పార్టీలో ఉన్నవారు నేడు ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఎమ్మెల్సీలుగా కొనసాగుతూ ఉన్నారని కానీ ఆయన పార్టీ నుండి సస్పెండ్ అయ్యే పనులు చేశారని పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడితే ఏనాటికైనా మంచి పదవులు వస్తాయన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ :వ్యక్తి మృతి

**విశాలాంధ్ర – చంద్రగిరి:** చంద్రగిరి బైపాస్ రహదారి తొండవాడ హ్యాపీ డాబా వద్ద సోమవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. జార?ండ్ రాష్ట్రానికి చెందిన రాజ్ దేవ్ సింగ్ 40 సంవత్సరాలు జీవనోపాధి కోసం వలస కార్మికుడిగా చంద్రగిరిలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. సోమవారం రాత్రి తన స్నేహితుడుతో కలిసి చంద్రగిరి నుండి పూతలపట్టు – నాయుడుపేట జాతీయ రహదారిలో భోజనానికి బయలుదేరారు. జాతీయ రహదారిలో గల హ్యాపీ డాబా వద్ద వారు ఇరువురు రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం అతివేగంగా వచ్చి రాజ్ దేవ్ సింగ్ ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజ్ దేవ్ సింగ్ కిందపడి ఆపస్మారక స్థితిలోకి వెళ్లి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు. రాజ్ దేవ్ సింగ్ స్నేహితుడు ఫిర్యాదు మేరకు ఎస్సై అనిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజ్ దేవ్ సింగ్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉండగా భార్య జార?ండ్ లో తన స్వస్థలం లోనే ఉంటూ తన భర్త మృతదేహాన్ని ఝార్కండ్ కు తరలించాలని కోరుతున్నప్పటికీ సుధీర ప్రాంతానికి తరలించటం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో తోటి వలస కార్మికులు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టి మిట్టిడుతున్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**విశాలాంధ్ర–సూళ్లూరుపేట :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలోని పెరిడిపాడు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసు కున్నారు. వాహనముల యందు లోడ్ చేయుచున్న 76 పి డి యస్ బస్తాలు యందలి 3500కేజి ల మరియు 7 ప్లాస్టిక్ బాగ్ ల యందలి 350కేజి ల మొత్తము 4150కేజి ను తిరుపతి విజిలన్సు అధికారులు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనము చేసుకోన్న బియ్యమును సూళ్ళురుపేట ఎంఎల్ఎస్ పాయింట్ నందు అప్పగించడమయినది. వాహనముల ను స్థాన్నిక పోలీస్ స్టేషన్ నందు అప్పగించడమయినది. సంబందీకుల పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## ప్రజాగళం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం
### సత్యవేడు టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం పిలుపు

**విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ :** నగిరి నియోజకవర్గం పుత్తూరులో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల పది నిమిషాలకు జరిగే ప్రజాగలం కార్యక్రమానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమంలో విజయవంతం చేయాలని సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు సత్యవేడు నియోజకవర్గం లోని సత్యవేడు బుచ్చినడికండిగా వరదయ్యపాలెం కెవిపి పురం నారాయణ మనం నాగలాపురం పిచ్చాటూరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బాలకృష్ణాపురంలో నీరుఅందక ఎండుతున్న పంటలు

## లోవోల్టేజ్ విద్యుత్తు సమస్యతో పలు వ్యవసాయ మోటార్లు దగ్ధం

విశాలాంధ్ర– సత్యవేడు:సత్యవేడు మండలంలో పలు పంచాయతీలలో లోవోల్టేజ్ విద్యుత్ సమస్య ఎదురవుతోంది.వేసవి తీవ్రత కావడంతో సాగులో ఉన్న పంటలకు రెండు రోజులకు ఒకసారి రైతులు సాగునీరు అందించాల్సి ఉంది.బోరు నీటి లభ్యతను బట్టి వ్యవసాయ మోటార్ల ద్వారా పంపింగ్ చేసి పంటలకు నీరు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో మండల పరిధిలోని బాల కృష్ణాపురం గ్రామంలో ప్రస్తుతం 100 ఎకరాలలో వరి పంట సాగులో ఉన్నట్టు రైతులు పలువురు పేర్కొంటున్నారు.అయితే ఇక్కడ లోవోల్టేజ్ విద్యుత్ సమస్య తలెత్తడంతో వ్యవసాయ మోటార్లు దగ్ధమవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.సాగులో ఉన్న పంటలకు సాగునీటిని పార్చడానికి రైతులు వ్యవసాయ మోటార్లు ఆన్ చేయగానే లోవోల్టేజ్ వల్ల మోటార్లు దగ్ధమవుతున్నట్టు బాధిత రైతులు సుధాకర్ నాయుడు, ఆంథోనీ,దశరథన్,తిరుమలై ఆచారి తదితరులు ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం 100 కె.వి కెపాసిటీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పరిధిలోను,63 కె.వి కెపాసిటీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పరిధిలో పలు వ్యవసాయ మోటార్లు దగ్ధమైనట్టు రైతులు పేర్కొంటున్నారు.ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ కన్నా అధికంగా వ్యవసాయ సర్వీసులను ఉండడం వల్ల లో వోల్టేజ్ సమస్య ఎదురవుతున్నట్టు రైతులు చెబుతున్నారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు తగ్గట్టు ట్రాన్స్ఫార్మర్ విద్యుత్తు కెపాసిటీ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో వ్యవసాయ విద్యుత్ మోటార్లు దగ్ధం కావడం వల్ల సకాలంలో సాగులో ఉన్న పంటలకు నీటిని పంపించేసి పార్చలేకపోతున్నామని రైతుల వాపోతున్నారు.దీని కారణంగా ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటలో ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.దీన్ని గుర్తించి ప్రస్తుతం బాలకృష్ణాపురం గ్రామంలో 63 కె.వి కెపాసిటీ ఉన్న ట్రాన్స్ఫార్మర్లు తొలగించి 100 కె.వి. కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్లు,అలాగే 100 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ ఉన్నచోట అదనంగా మరో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని రైతులు పలువురు కోరుతున్నారు.ఇదే తరహాలో మండలంలోని ఎన్ఆర్ అగ్రహారం,రాచపాలెం, చిన్నఈటిపాకం, సత్యవేడు తదితర ప్రాంతాల్లో కూడా రైతులు లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నట్టు రైతుల పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దీనిపై స్పందించి వ్యవసాయ మోటార్లకు లోవోల్టేజ్ విద్యుత్తు సమస్య తలెత్తకుండా చూడడానికి తగు చర్యలు తీసుకోవడంతో పాటు సాగులో ఉన్న పంటలు ఎండి పోకుండా కాపాడాలని రైతుల కోరుతున్నారు.

## అందుబాటులో శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగం

విశాలాంధ్ర– తిరుపతి : శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగాన్ని టీటీడీ మంగళవారం నుండి భక్తులకు అందుబాటులో ఉంచింది. ప్రతి ఏటా లాగానే రాబోయే నూతన తెలుగు సంవత్సరాది శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగాన్ని టీటీడీ ముద్రించింది. మంగళవారం నుండి తిరుమల, తిరుపతిలలోని టీటీడీ పుస్తక విక్రయ కేంద్రాలలో రూ.75 చెల్లించి భక్తులు వీటిని కొనుగోలు చేయవచ్చు. మిగిలిన ప్రాంతాల్లో త్వరలో టీటీడీ అందుబాటులోనికి తీసుకురానుంది.

## వాహన తనిఖీలలో నగదు సీజ్

విశాలాంధ్ర –గుడిపాల : గుడిపాల మండలంలోని తమిళనాడు సరిహద్దుల్లో గల గొల్లమడుగు చెక్పోస్ట్ వద్ద వేలూరు నుండి నెల్లూరు కి వెళు న్న చేపల వాహనంలో ఎటువంటి ఆధారాలు లేని 2,01,280 నగదును సీజ్ చేసినట్లు గుడిపాల ఎస్సై శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు, ఎన్నికల కోడ్ లో వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో ఎన్నికల నిబంధనలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు, ఎన్నికల నిబంధనలను ప్రకారం 50 వేలకు మాత్రమే పరిమితం అన్నారు అంతకుమించి నగదు, బంగారం వెండి ఆభరణాలు వస్తువులు తరలిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసరావు హెడ్ కానిస్టేబుల్ జయరాం తనిఖీ బృందం గణపతి పాల్గొని పై నగదుని సీజ్ చేశారు.

## ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలంటూ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : మరోసారి ప్రజలకు మేలు జరగాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నూక తోటి రాజేష్ ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు మండలంలోని నీర్పాకోట పంచాయితీ పరిధిలోని ఎస్టీ కాలనీ, మిట్ట హరిజనవాడ, కంపాళ్యం,కుక్కంబాకం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గుర్చి క్షుణ్ణంగా ప్రతి వ్యక్తి వివరించారు, నవరత్నాలు ద్వారా అందించిన సంక్షేమ పథకాలు లబ్ది పొందిన విధానంపై వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ బండి ముని కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు ఆరని సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంటరీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె ఎం రాజా, తులసి యాదవ్, మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్, కేతారి హరి ప్రసాద్, కొండాగిరి,యువత, కార్యకర్తలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ అళఘనాథ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి, అమ్మ వార్లకు విశేషాలంకరణ చేశారు. రథంలో నిలిపి పట్టణ పురవీధుల్లో రథోత్సవం నిర్వహించారు. భక్తులు గోవింద నామ స్మరణ చేస్తూ రథోత్సవంలో పాల్గొన్నారు. పలువురు భక్తులు, స్వచ్ఛంద సంస్థల వారు మార్గ మధ్యలో భక్తులకు మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించారు.

## పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించండి

### నాని సోదరి ధనలక్ష్మి

విశాలాంధ్ర – పాకాల : పులివర్తి నాని ని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సోదరి ధనలక్ష్మి ప్రజలను కోరారు. మంగళ వారం పాకాల మండలంలోని ఇరంగారి పల్లి గ్రామ పంచాయతీలో రెండవ రోజు ధనలక్ష్మి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పకీర్ పేట,తలారి పల్లి ,పాలినేని వారి పల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మే నెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి పులివర్తి నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపితోనే గ్రామాల అభివృద్ధి: నెలవల

విశాలాంధ్ర–దొరవారిసత్రం:తెలుగుదేశం పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం దొరవారి సత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగులు రావాలన్న మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని ప్రతి ఒక్కరు తమ ఓటును తెలుగుదేశం పార్టీకి వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం నెలబల్లి గ్రామం లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీటితోపాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, తనియాలి మాజీ సర్పంచ్ గుత్తా ప్రమీలమ్మ, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోని జక్కరయ్య , నాయకులు ముత్యాల బాబు తదితరులు ఉన్నారు.

## బంగారమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర– కార్వేటిన గరం: కార్వేటినగరంలోని గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వివిధ గ్రామాల నుండి భక్తులు మొక్కుబళ్ళు తెచ్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయం కిటకిటలాడింది ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 3న శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర– తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 3వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఏప్రిల్ 5 నుండి 13వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

## మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర – పాకాల : తండ్రికి తగ్గ తనయుడుగా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభి వృద్ధి పథంలో నడపడానికి అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సోదరుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం పాకాల మండలంలోని మొగరాల గ్రామపంచాయతీలో హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొగరాల గ్రామపంచాయతీలోని పెద్ద హరిజనవాడ, కొత్తరామాపురం ,జంగాలపల్లి ,జంగాలపల్లి బీసీ కాలనీ, జంగాలపల్లి హరిజనవాడ,కృష్ణాపురం,కృష్ణాపురం హరిజనవాడ, నేల దాని పల్లి, పచ్చిపాలపల్లి ,పచ్చిపాలపల్లి హరిజనవాడ, గొల్లవాని వంక గ్రామాలలో ఇంటింటికివెళ్లి వైఎస్సార్ పాలనలో జరిగిన అభివృద్ధి అందిన సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరించారు. తండ్రికి తగ్గ తనయునిగా జనంతో మమేకమై ప్రజల కష్టాల్లో పాలుపంచుకునేందుకు వచ్చిన మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘనస్వాగతం

విశాలాంధ్ర–రేణిగుంట: జిల్లాలో రెండురోజుల పర్యటన నిమిత్తం మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కి ఘనస్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భీమ్ రావు, తిరుపతి థర్డ్ ఎడిజే జస్టిస్ ఎం. గుర్నాథ్, తదితర న్యాయమూర్తులు రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలికిన వారిలో వున్నారు.

## గుడిపాలలో 5,76 ,000 లక్షల నగదు సీజ్

విశాలాంధ్ర – గుడిపాల : గుడిపాల మండలంలోని తమిళనాడు సరిహద్దుల్లో గల ముతిరాజ్ కుప్పం చెక్పోస్ట్ సిబ్బంది మరియు ఎస్.ఎస్.టి టీం సిబ్బంది కలిసి ముత్తురాజ్ కుప్పం చెక్పోస్ట్ నందు తనకీలలో చెన్నై నుంచి బెంగుళూరుకు వెళుతున్న ఐచర్ వ్యాన్ లొ తనికీ చేయగా 5,76 ,000 రూపాయలు ఎటువంటి ఆధారాలు లేని నగదును సీజ్ చేసినట్లు గుడిపాల ఎస్సై శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి -బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర–తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం దిగువకొణతనేరిలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. అభివృద్ధి కోసం టీడీపీ కూటమిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, క్లస్టర్ ఇన్ ఛార్జి గాలి చలపతి నాయుడు, బొల్లినేని జగన్నాథంనాయుడు, మునిరాజా నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, జడ్పీటీసీ తిరుమలయ్య, సర్పంచ్ బాలాజీ నాయుడు, దశరథాచారి, భాస్కరయ్య, లెక్కల మురళి, పవన్, భాస్కర్ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలో చేరిన 35 కుటుంబాల దళితులు

విశాలాంధ్ర– గంగాధర్ నెల్లూరు : గంగాధర్ నెల్లూరు మండల పరిధిలోని వరత్తూరు పంచాయతీకి చెందిన కాలే పల్లెలో వైకాపా నేతలు గోపాల్ రెడ్డి కోదండ రెడ్డిలతో పాటు నరసింగాపురం గ్రామానికి చెందిన 35 కుటుంబాల దళితులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ జనసేన ఇన్చార్జి యుగంధర్ వీరికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాల్వేపల్లి పంచాయతీలో మీ ఇంటికి మీ తామస్ కార్యక్రమం సందర్భంగా టిడిపి నేతలు మునిరత్నం నాయుడు నాగరాజు నాయుడు దేవపత్తి ధనుంజయ నాయుడు జ్యోతి యాదవ్ నరసింహులు సోమశేఖర్ నాయుడు తులసి రెడ్డి లోకనాథం తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం చేశారు. అనంతరం వీరు ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ రానున్న శాసనసభ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి పాలనతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని బడుగు బలహీన రైతాంగ అభివృద్ధికి తేడాను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్ జిల్లా కార్యదర్శి కృష్ణం నాయుడు ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం కోదండ రెడ్డి రాంబాబు రెడ్డి గణేష్ రెడ్డి వినాయక సూరి రెడ్డి తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సెజ్ పాలసీ ఫోరమ్‌లో శ్రీసిటీ ఆర్థిక పరివర్తన నమూనాపై వివరణ

విశాలాంధ్ర– సత్యవేడు: సెజ్లు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి తో కలసి సెజ్ లపై పరిశోధనలు చేసే అంతర్జాతీయ విద్యా సంస్థల వేదిక మంగళవారం న్యూఢిల్లీలో 'సెజ్ పాలసీలపై అంతర్జాతీయ దృక్పథం' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. సెజ్ ల ప్రధాన సమస్యలపై అవగాహన కలిగిన నిపుణులు,విధాన రూపకర్తలు,అధికారులు,విద్యావేత్తలు,పారిశ్రామికవేత్తలు ఇందులో పాల్గొన్నారు. ఇందులో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సెజులు మరియు ఇండస్ట్రియల్ పార్క్స్ ఛైర్మన్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పాల్గొని, సెజ్ ల దృక్పథం, మౌలిక సదుపాయాల వృద్ధి' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో తన లోతైన విశ్లేషణలను తెలియచేశారు. శ్రీసిటీ అభివృద్ధి గురించి వివరణ ఇస్తూ ఒకప్పటి 'వెనుకబడిన' ప్రాంతం నేడు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక కేంద్రంగా ఎలా రూపాంతరం చెందిందో వివరించారు. 29 దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తూ 220 పరిశ్రమలకు నిలయంగా, భారతదేశంలో ప్రముఖ తయారీ గమ్యస్థానంగా శ్రీసిటీ పాత్రను వివరించారు. శ్రీసిటీ ఏకీకృత విధానాన్ని వివరిస్తూ,ప్రత్యేక ఆర్థిక మండలి డొమెస్టిక్ టారిఫ్ జోన్, ఫ్రీట్రేడ్ వేర్‌హౌసింగ్ జోన్, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లతో కూడిన సమగ్ర పర్యావరణ వ్యవస్థను నెలకొల్పి, నూతన ఆవిష్కరణలు మరియు ఉత్పాదకతను ప్రోత్సహిస్తున్నామని అంటూ డాక్టర్ సన్నారెడ్డి పేర్కొన్నారు. సుస్థిరత, ఆధునిక సౌకర్యాలు, అద్భుత సామాజిక మౌలిక సదుపాయాల ఏర్పాటుకు శ్రీసిటీ కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, చిత్తశుద్ధితో కూడిన స్మార్ట్ ప్లానింగ్ ద్వారా ఒక ప్రాంతాన్ని ఆర్థిక శక్తిగా మార్చగలమన్న దానికి శ్రీసిటీ ఒక చక్కటి ఉదాహరణ అని అన్నారు చర్చా వేదికకు అధ్యక్షత వహించిన సెజ్ ల కేంద్ర మాజీ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ డాక్టర్ ఎల్.బి. సింఘాల్, ఇతర ప్రముఖులు శ్రీసిటీ ప్రత్యేకతలను ప్రశంసించారు. ఈపిఈసిఎస్ కేంద్ర డైరెక్టర్ జనరల్ అలోక్ చతుర్వేది అధ్యక్షతన జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో చైర్మన్ భువనేష్ సేథ్, ప్రొఫెసర్లు హెల్గర్ గోర్గ్, అరి కొక్కో తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖ ప్రొఫెసర్లు సెజులు మరియు విధానాలపై సోదాహరణ ప్రసంగాలు చేశారు. దేశ పారిశ్రామికాభివృద్ధిలో భాగస్వామ్యం, సామాజికాభివృద్ధికి దోహదపడే ప్రణాళికలు, మొదలైన అంశాలు శ్రీసిటీ యొక్క పాత్రను ప్రస్ఫుటంగా చాటుతున్నాయి.

## కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి ..ప్రముఖులను కలిసిన మండ్ల రాజేష్

విశాలాంధ్ర – గూడూరు : వైఎస్ఆర్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన మండ్ల రాజేష్ కుమార్ ఎంపికయ్యారు. మంగళవారం ఆయన గూడూరు పట్టణ ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిశారు. తొలుత సనత్ నగర్లోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. విషయం తెలుసుకున్న మురళీధర్ రాజేష్ ను అభినందించారు. అలాగే కరణాల వీధిలోని స్వచ్ఛంధ్ర చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మను కలిసి పూల బొకే, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ రాజేష్ కు వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అలాగే వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డిని కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. కార్మిక సంఘాలలో పనిచేసి అనుభవం కలిగిన రాజేష్ కు రాష్ట్ర స్థాయి పదవి దక్కడం శుభ పరిణామం అన్నారు. అనంతరం వైఎస్ఆర్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండ్ల రాజేష్ కుమార్ మాట్లాడుతూ పట్టణం, నియోజకవర్గ వైసీపీ నాయకుల సూచనలు, సలహాలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి, కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. గూడూరులాంటి చిన్న పట్టణంలో కార్మిక ఉద్యమాలు చేస్తున్న తనను అధికార పార్టీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన వెంట బాలిబోయిన రమేష్ యాదవ్, సచివాలయ కో కన్వీనర్ రాఘవ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నం మురళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలోకి భారీగా వలసలు : థామస్

విశాలాంధ్ర– గంగాధర నెల్లూరు : గంగాధర్ నెల్లూరు మండల పరిధిలోని వేపంజేరి పంచాయతీలో వైకాపా నుండి భారీ ఎత్తున నేతలు కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ జనసేన ఇన్చార్జ్ యుగంధర్ వీరికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. వైసీపీకి పెట్టని కోటగా ఉన్న వేపంజేరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై విరక్తి చెంది చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని 60 కుటుంబాలు టిడిపిలో చేరడం సంతోషదాయకమని ప్రతిరోజు నియోజకవర్గ పరిధిలో ప్రతి పంచాయతీ పరిధిలో నుండి వైకాపా నేతలు టిడిపిలో చేరుతున్నారని రానున్న రోజుల్లో మరింతమంది టిడిపిలో చేరడానికి చర్చలు కొనసాగుతున్నాయని చంద్రబాబును బాసటగా గెలిచి రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు పార్టీ మారుతున్నారని డాక్టర్ తామస్ అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ ఓటర్లను ఓట్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు స్వామి దాస్ జిల్లా కార్యదర్శి కృష్ణమనాయుడు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ జ్యోతి యాదవ్ రఘునాథ నాయుడు పద్మనాభం రెడ్డి కృష్ణారెడ్డి తోపాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన వెంకటేశ్వర్ రెడ్డి దేవదాసు రెడ్డి నరసింహులు రెడ్డి గణేష్ రెడ్డి కృష్ణమూర్తి బాబు తిరుమల తదితరులు మాట్లాడుతూ వైకాపా 5 ఏళ్ల పాలనలో తమ పంచాయితీలు అభివృద్ధి కుంటుపడిందని దీంతో తాము టిడిపిలో చేరామని అన్నారు.

## తిరుపతిలో రిలయన్స్ ట్రెండ్స్ నూతన స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర– తిరుపతి: రిలయన్స్ ట్రెండ్స్ తిరుపతి, కరకంబాడి రోడ్, చిత్తూరు జిల్లా ప్రాంతంలో తమ ఐదోవ నూతన స్టోర్ ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 10000 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత మరియు ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉందన్నారు. అలాగే ఈ స్టోర్ తిరుపతి ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉందన్నారు. ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్సెసరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249 కి ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చన్నారు. అంతే కాదు రూ.3999 కొనుగోలు పై వినియోగదారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారన్నారు. కాబట్టి గొప్ప ఫ్యాషన్ షాపింగ్ అనుభవాన్ని ఆనందించడానికి ఇప్పుడే తిరుపతి ప్రాంతంలోని కరకంబాడి రోడ్ ట్రెండ్స్ స్టోర్‌కి వెళ్లాలన్నారు.

## జగనన్న పాలనలోనే సంక్షేమం...చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితోనే అభివృద్ధి

విశాలాంధ్ర– రామచంద్రాపురం : ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో సంక్షేమం పథకాలతో సుపరిపాలన అందిస్తున్నారని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు మంగళవారం సి రామాపురం పంచాయతీ పరిధిలోని దిగువ రామాపురం, ఆది ఆంధ్ర వాడ, హరిజన వాడల్లో పల్లెబాట కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ధ్యానేష్ రెడ్డికి జడ్పీటీసీ సభ్యులు పల్లెటి ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు అడుగడునా మహిళలు కర్పూర హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించారు అనంతరం ఆయన గడప గడపకు వెళ్ళి పేరు పేరునా అప్యాయంగా పలకరించిన ధ్యానేష్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందజేసారు ప్రతి ఒక్కరిని సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కార దిశగా సాగారు చంద్రగిరి ఎమ్మెల్యే నియోజకవర్గానికి ఐదేళ్ల ల్లోచేసిన సేవలను గుర్తు చేశారు చంద్రగిరి నియోజకవర్గానికి సంక్షేమ ఫలాలతోపాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించాలన్నా ఆంధ్ర రాష్ట్రం మరిన్నీ అభివృద్ధి జరగాలన్నా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా అన్నయ్య మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యే గా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు కొట్టె వేణునాథరెడ్డి మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, మండల ఇన్చార్జి గణపతి నాయుడు, నల్లందుల సుధాకర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు సరసాని చిట్టిబాబు,ముప్పేలి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసిలు కొట్టె చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, వైయస్సార్ సిపి నాయకులు చిరంజీవి రెడ్డి,నెల్లేపల్లి వెంకటేష్, అశోక్ కుమార్, సుధాకర్,కవిత, శెల్వీ దొరస్వామి,పుష్ప కాంత్ రెడ్డి , మురళి కృష్ణ రెడ్డి, భాస్కర్ రాయలు, వెంకటేష్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి :ఎండా కాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టాలి అని, కమాండ్ కంట్రోల్ రూం కు ఫిర్యాదు అందిన త్రాగునీటి సరఫరా స్కీమ్ ల మరమ్మత్తు 48 గంటల్లో, హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు 24 గంటల్లో పరిష్కరించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగు నీటి పై సమీక్ష నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం పనుల్లో ఎస్సీ ఎస్టీ కుటుంబాల కవరేజీ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎండాకాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు, ఉపాధి హామీ పథకం కార్యక్రమం ద్వారా కూలీలకు ఉపాధి పని దినాలు కల్పించడం వంటి పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి నివారణ కొరకు కంటింజెంట్ ప్రణాళికలు సిద్ధం చేయాలని, బోర్ల ఫ్లషింగ్, డీపెనింగ్ కొరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు వాడుకోవాలి అని తెలిపారు. నీటి సరఫరా సమస్యలపై జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నామని, నీటి సరఫరా స్కీమ్ ల మరమ్మత్తు ఫిర్యాదులు 48 గంటల్లో, హ్యాండ్ పంప్ ల మరమ్మత్తుల ఫిర్యాదులు 24 గంటల్లో పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మున్సిపాలిటీ, మండలాల్లో త్రాగునీటి నిర్వహణపై తాసిల్దార్లు, ఎంపిడిఓ, డి.ఈ/ఏ.ఈ ఆర్డబ్ల్యూఎస్ - కన్వీనర్, ఎలక్ట్రిసిటీ అధికారులు కలిసి సమావేశం నిర్వహించాలనీ సూచించారు. అలాగే జిల్లా కేంద్రంలో కూడా సమన్వయ సమావేశం నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ భూమి మీద ప్రతి ప్రాణి చాలా విలువైనదే అని అన్నారు. పట్టణాలలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు పూర్తిగా నింపేలా, మల్టీ విలేజ్, హ్యాబిటేషన్ డిస్ట్రిబ్యూషన్ సిపిడబ్ల్యూ స్కీమ్స్ ను నింపాలని, అలాగే జూన్ 31 వరకు చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నందు కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించాలని, సరాసరి వేతనం మెరుగ్గా అందేలా, ఎస్సి,ఎస్టీ హ్యాబిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికా బద్ధంగా అర్హులైన అందరూ కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో చంద్రగిరి, తొట్టంబేడు, వాకాడు, శ్రీకాళహస్తి, తిరుపతి రూరల్, వరదయ్య పాలెం, చిన్న గొట్టిగల్లు తదితర ప్రాంతాలు ఎస్సీ,ఎస్టీ కుటుంబాల కవరేజిపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలని ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ బిల్లులను రేపు మధ్యాహ్నం లోపు పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో పంచాయితీ రాజ్ శాఖ వారు ర్యాంపులు ఏర్పాటు, మరుగుదొడ్లు, పవర్ సప్లై బోర్డులు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీడబ్ల్యూడి ఓటర్ ల కొరకు ఒక వీల్ చైర్ తప్పక ఉండాలని అన్నారు. విసి హాజరు కాని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా త్రాగునీటి సరఫరా అధికారి విజయ్ కుమార్, పథక సంచాలకులు, డ్వామా శ్రీనివాస రావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వైకాపా సామగ్రి పట్టివేత

## కఠిన చర్యలు చేపట్టాలన్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట విమానాశ్రయం సమీపంలో భారీగా వైసిపి ప్రచార సామాగ్రిని సీజ్ చేసిన ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు. రేణిగుంట మండలం విమానాశ్రయ పరిధిలో ఉన్న గోడౌన్ లో ఉన్న వైకాపా సామగ్రిని మంగళవారం గాజులమండ్యం పోలీసులు సహాయంతో ఎన్నికల అధికారులు సీజ్ చేశారు. వివరాలలోకి వెళితే రాజకీయ పార్టీలు వారి ప్రచార సామాగ్రికి అనుమతులు తీసుకోవాల్సి ఉంది, అయితే ఓ ప్రైవేటు గొడవ్ లో భారీ మొత్తంలో వైసిపి ప్రచార సామాగ్రిని నిలువ చేసుకొని ఇతర ప్రాంతాలకు ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఎన్నికల అధికారులు పట్టి సీజ్ చేశారు. పోలీసు రాకను గమనించిన ప్రైవేటు గోడౌన్ లో ఉన్న సిబ్బంది తాళాలు వేసుకొని పరారీ అయ్యారు.ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా నిధులు నిర్వహించాలి :-ఎన్నికల విధులు నిర్మావహిస్తున్న అధికారులు నిష్పక్షపాతంగా నిధులు నిర్వహించాలని వైకాపా ఎమ్మెల్యే లకు, నాయకులకు లోబడి పనిచేయకూడదని టీడీపీ నాయకుడు నరసింహ యాదవ్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న వైకాపా సామగ్రి ఓటర్లను ప్రభావితం చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున టిడిపి నాయకులు చేరుకుని వారి న్యాయవాది ఎన్నికల అధికారితో ఈ సామాగ్రి పై చర్చించారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య పదవి విరమణ

**విశాలాంధ్ర-వెదురుకుప్పం:** పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య పదవి విరమణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేఖ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పుడు ప్రతి ఉద్యోగి బదిలీ , పదవి విరమణ అనేది సహజమే అని తెలియజేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య అందరి మన్ననలను పొందిన వారని అందరితో ఒక కుటుంబ సభ్యులుగా ఉండి అందరిని సమన్వయం చేసుకొని పనిచేయడంలో తన పాత్ర ఆమోఘం అన్నారు. ఆయన పదవీ విరమణ అయితే అందరిని బాధ కలిగించిందని తెలిపారు. ఆయన శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలని కలిగి వెంకటేశ్వర స్వామిని మనసారా కోరుకుంటున్నామని తెలియజేశారు. పదవి విరమణ అయిన తర్వాత ఆయన సామాజిక సేవలో మరింత ముందు ఉంటారని పేర్కొన్నారు. నిరంతరం ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఆయన ప్రజల్లోనే మమేకమైన వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి నరసింహులు, డాక్టర్ ప్రవీణ, సూపర్వైజర్లు ఈశ్వరి, మోహన్ మురళి, ఎల్టి దేవిడ్,ఎం .ఎల్ హెచ్. పి .లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పుత్తూరు ప్రజాగళం రోడ్‌షోకు తరలిరండి

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో బుధవారం మద్యాహ్నం జరుగుతున్న ప్రజాగళం రోడ్షోకు పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరు హాజరై విజయవంతం చేయాలని నగరి నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటలకు పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డు కాపు వీధి కూడలిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజాగళం రోడ్ షో జరుగుతుంది. ఈ రోడ్ షో కు నగరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మూడు పార్టీల కుటుంబ సభ్యులు, కార్మిక కర్షక, మహిళలు, యువత ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసింది గా కోరారు.

## స్మార్ట్ సిటీ పనులను సమీక్షించిన కమిషనర్

**విశాలాంధ్ర- తిరుపతి :** తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో తిరుపతి స్మార్ట్ సిటీ ఎండి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సమీక్షించారు. ఐట్రిపుల్ సి పనులు చాలా నెమ్మదిగా నడుస్తున్నాయని, పనులు వేగవంతం చేయాలన్నారు. కచ్చపి ఆర్ట్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వినాయకసాగర్లో పూర్తి చేయవల్సిన పనులపై సమీక్షిస్తూ పనుల వేగవంతంపై దృష్టి సారించాలని, వినాయకసాగర్ ముందర నిర్మించే షాపు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు, ఇతర పనుల స్థితి గతులపై చర్చించి పనుల వేగవంతానికి కాంట్రాక్టర్లు పని చేయాలని, నిర్మాణాల పనులపై అధికారులు దృషి సారించాలని తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈఈ విజయకుమార్ రెడ్డి, ఏయికాం సంస్థ ప్రతినిధి భాలాజీ, స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సి-విజిల్"లో ఫిర్యాదుపై ఏఆర్వో, అరుణ విచారణ

**విశాలాంధ్ర -చిత్తూరు :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి "సి విజిల్" ద్వారా అందిన ఫిర్యాదుపై ఏఆర్వో, కమిషనర్ అరుణ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. మంగళవారం ఎస్బిఐ కాలనీ మొదటి వీధిలో తెలుగు దేశం పార్టీ నాయకులు డి. ప్రసాద్ రావు కార్యాలయం వద్ద అనుమతులు లేకుండా హోర్డింగ్స్ పెట్టారని సి-విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై ఎంసీసీ, ఎఫ్ఎస్టీ అధికారులతో కలిసి ఏఆర్వో, కమిషనర్ అరుణ తనిఖీలు చేశారు. కార్యాలయం వద్ద హోర్డింగ్స్, వాహనాలు, సౌండ్ సిస్టమ్ కు సంబంధించి తీసుకున్న అనుమతులను పరిశీలించారు. అన్నింటికీ సరైన అనుమతులు తీసుకున్నట్లు గుర్తించి, రిటర్నింగ్ అధికారికి నివేదిక అందించారు. సి విజిల్ యాప్ ద్వారా నగరపాలక పరిధిలో ఇప్పటివరకు 19 ఫిర్యాదులు అందాయని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. అందిన ఫిర్యాదులను ఎంసీసీ, ఎఫ్ఎస్టీ బృందాలు 30 నిమిషాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకొని, రిటర్నింగ్ అధికారికి నివేదికలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంసీసీ, ఎఫ్ఎస్టీ అధికారులు రామకృష్ణుడు, గోపి, గోపాలకృష్ణ వర్మ, పోలిసులు పాల్గొన్నారు.

## ప్రజాగళం ఏర్పాట్లను పరిశీలించిన అమరనాథ రెడ్డి

**విశాలాంధ్ర - పలమనేరు :** నేడు పలమనేరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న ప్రజాగళం కార్యక్రమ ఏర్పాట్లను మాజీ మంత్రి అమరనాథ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆ మేరకు భహిరంగ సభ జరగనున్న పట్టణంలోని జవిళివీధితో పాటు గంగవరం మండలంలోని హెలిప్యాడ్ స్థలం మరియు చంద్రబాబు కాన్వాయ్ రానున్న ప్రాంతాలను ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నేతలకు ఆయన పలు సూచనలు చేశారు. అదేవిధంగా కార్యక్రమ విజయవంతం కావడానికి సుమారు వందమంది యువతను వాలంటీర్ లుగా ఏర్పాటు చేసి వారికి విధులను కేటాయించడంతో పాటు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ వి బాలాజీ,ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, ఖాజా పీర్, నాగరాజు, పెద్దబ్బ,సుబ్బు, మంజునాథ్ మరియు జనసేన నాయకులు పూల చైతన్య, హరీష్ తదితరులు ఉన్నారు.